శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలి

**విద్య వైద్య రంగాలపై దృష్టి సారించాలి**
**మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు**



**వెంకటాచలం మే 2 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేస్తూ ఆపదలో ఉన్న తోటి స్నేహితులకు, తన వంతు సహాయ సహకారాలు అందించాలని, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వెంకటాచలంలోనే గొలగమూడి లోనే భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో కలిసి కమిటీ సభ్యులు, విశ్వంభరుడు పేరుతో భగవాన్ వెంకయ్య స్వామి జీవిత చరిత్రపై రామకృష్ణ రాసిన గ్రంధాన్ని వెంకయ్య నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. **వెంకయ్య నాయుడు మాట్లాడుతూ** సమాజ సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ సేవా భావం దైవభక్తి పెంపొందించుకోవాలన్నారు. ఆశ్రమ ద్వారా చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలకు విద్య వైద్యం వసతులు ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమన్నారు. నా జీవితంలో స్కూలు చదివే సమయంలోనే నేను కూడా శ్రీరాంపురం గ్రామంలో వెంకయ్య స్వామిని ప్రత్యక్షంగా చూడటం జరిగిందన్నారు. మినీ తిరుమల తరహాలో ఇక్కడ చేస్తున్న సేవా కార్యక్రమాలు నాకు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాల చదివి అంచెలంచెలుగా ఎదిగి, దేశంలోనే అత్యుత్తమమైన రెండో పదవైన ఉపరాష్ట్ర పదవికి ఎంపిక కాబడ్డానన్నారు. గొలగమూడి క్షేత్రం కేవలం ఆధ్యాత్మిక కేంద్రం నిత్యం అన్నదానం, గోశాల, ఉచిత విద్య హాస్టల్, దివ్యాంగులకు పరికరాలు, కళాశాల సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎలాంటి లాభాపేక్షా లేకుండా ఈవోగా బాలసుబ్రమణ్యం ఇక్కడ చేస్తున్న సేవలు ఎంతో సంతోషాన్నిచ్చాయి అన్నారు.

## తరుణవాయి ,పడమటి పాళెం గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- ఐటిఐ కాలేజ సిమెంట్‌రోడ్డును ప్రారంభించిన మంత్రి ఆనం**
**- పటమటిపాళెం లో రూరల్ ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి**





**సంగం, మే 2, ప్రభాతవార్త :** సంగం మండలం తరుణవాయి గ్రామంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తరుణవాయి గ్రామం వద్ద మంత్రి ఆనంకి స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిదులు ఘనస్వాగతం పలికారు. మంత్రి మొదట హనుమాన్ జంక్షన్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరుణవాయి గ్రామంలో 72.90 లక్షలతో ఐటిఐ కాలేజి సిమెంట్‌రోడ్డును ప్రారంభించారు. గ్రామ ఆయకట్టు పరిధిలో 57.75 లక్షలతో నీటిపారుదల కాలువల మరమ్మత్తుల పనులను మంత్రి ప్రారంభించారు. అలాగే 31.60 లక్షలతో ఇంటింటికి కొళాయి రక్షిత మంచినీటి పథకం ,పంపుషెడ్‌ను ప్రారంభించారు. అలాగే తరుణవాయి గ్రామంలో 1.62 కోట్లతో అభివృద్ది పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి స్వగ్రామమైన పడమటిపాళెంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. పడమటి పాళెం గ్రామంలో 1.71 కోట్లతో అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టారు .ఈ సందర్బంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ది కార్యక్రమాలు చేపబుతున్నామని అన్నారు. కోట్లాది రూపాయాలతో మౌళిక వసతులు కల్పిస్తు సిమెంట్‌రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, సాగునీటి కాలువల అభివృద్దికి ప్రాధన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పడమటిపాళెం గ్రామంలో 3.38 కోట్ల అభివృద్ది పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మండలంలోని గ్రామాలలో తమ కుటుంబానికి ఉన్న అనుబందం ప్రత్యేకమని తెలిపారు. ప్రజలు చూపుతున్న ఆత్మీయతను ఎప్పటికి మరలేని అని అన్నారు. ఈకార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె కైవల్యారెడ్డి ,ఆత్మకూరు ఆర్‌డిఓ పావనీ, పిమ్స్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడు, మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, సొసైటీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, పంచాయితీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి, నీటిసంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులరెడ్డి,ఆనం ప్రసాద్‌రెడ్డి,మెట్టు విజయకృష్ణారెడ్డి, దువ్వూరు సొసైటీ అద్యక్షులు బండా హరికిషోర్‌రెడ్డి, జెండాదిబ్బ నాయకులు నరేష్, పడమటిపాళెం నాయకులు శశిదర్‌రెడ్డి, జెండాదిబ్బ నాయకులు పర్వతాల వెంకటరత్నం, పెంచలయ్య మండలంలోని పలువురు టిడిపినాయకులు, అధికారులు పాల్గోన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను వసతి గృహాలలో ఉత్తమ ఫలితాలు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అభినందిస్తూ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. అత్యధిక మార్కులు సాధించిన కావలి, ఉదయగిరి, పొదలకూరు పరిధిలోని విద్యార్థులైన ఏ. సంతోష్ (584), వి.వి. సూర్య ప్రణీత్ (574), సిహెచ్. వినీత (574), పి.ప్రవీణ్ కుమార్ (574), ఆకుల సంతోష్ (562), జే. నిరంజన్ (561), యం. సాయి శశాంక్ రెడ్డి (561), ట్. కార్తీక్ (558)లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయగా, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన వసతి గృహ సంక్షేమ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు శోభా రాణి, తదితరులు పాలొన్నారు.





## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఆహ్వానం**





**బుచ్చి మే 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ఈనెల 7 నుండి 17 వరకు జరగునున్న నేపద్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పట్టు కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కమీటి సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గోన్నారు.

## ఏఎస్‌పేట బస్టాండ్ సెంటర్‌లో అగ్నికి ఆహుతైన ట్రాన్స్‌ఫార్మర్లు

**- విద్యుత్ అంతరాయం - ఏఎస్‌పేటలో అకాల వర్షం**



**అనుమసముద్రంపేట,మే2,ప్రభాతవార్త:** ప్రముఖ యాత్రా స్థలమైన ఏఎస్‌పేట మండల కేంద్రంలో శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. గాలులకు తీగలు రాసుకొని మంటలు లేచాయి. మంటలు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడడంతో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న చెత్త కాలుకుంది. దాంతో మంటలు అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అంటుకున్నాయి. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు.దాంతో విద్యుత్ నిలిపివేశారు. అయినా మంటలు ఉధృతమై ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. పక్కపక్కనే అమర్చి ఉన్న మూడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి ఉండవచ్చని అంటున్నారు. దట్టమైన పొగలు రావడంతో ఆప్రాంతంలో భయాందోళనలు అలుముకున్నాయి. అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి ట్రాన్స్‌ఫార్మర్లుమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులు చేసి కానీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు కానీ వెంటనే ఏరల్పటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తాం

**- నెల్లూరులో తొలిసారి మహానాడు - రంగంలోకి దిగిన టీడీపీ కీలక నేతలు**
**- 5 లక్షల మందితో బహిరంగ సభ**
**- వేదిక కోసం మంత్రి నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ బృందం అన్వేషణ**
**- 4 ప్రదేశాల్లో స్థల పరిశీలన పూర్తి**
**- జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు - మంత్రి నారాయణ**



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ ఏడాదికోసారి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకునే మహానాడుకు తొలిసారి నెల్లూరు జిల్లా వేదిక కాబోతోంది. ఈ నెల 27 నుంచి 3 రోజుల పాటు జరగనున్న మహానాడు వేదిక ఎంపిక కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, సీఎం ఫోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీరాష్ట్ర స్థాయి నేత జయరామిరెడ్డి, ముఖ్య నేతలతో కూడిన టీడీపీ బృందం శనివారం కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేసింది. కోవూరులో 2, నెల్లూరు రూరల్ ప్రాంతంలో 2 కలిపి మొత్తం 4 కీలక ప్రదేశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ పరిశీలించిన ప్రాంతాల నివేదికను సెంట్రల్ పార్టీ ఆఫీసుకు పంపుతామన్నారు. మరో 2 రోజుల్లో వేదికపై పూర్తి క్లారిటీ ఇస్తామని తెలిపారు. మహానాడుకు సుమారు 5 లక్షల మంది ప్రతినిధులు, కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సమన్వయం చేసుకొంటూ సమిష్టి కృషితో మహానాబును దిగ్విజయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మహానాడును తెలుగుదేబూతి పండుగగా అభివర్ణించారు. జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా చేస్తామన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ మహానాడును నెల్లూరులో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, యువనేత నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మొదటిసారిగా మహానాడు జరుగుతుండడం తమ అదృష్టమని వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర, సీఎం ఫోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నెల్లూరులో మహానాడు సందడి

## ఏర్పాట్లపై మంత్రులు ఆనం, ఫరూక్, నారాయణ కీలక సమీక్ష

**- రంగంలోకి దిగిన హేమాహేమీలు**



నెల్లూరు, మే 2, ప్రభాతవార్త - వైద్యం రాష్ట్రం గర్వించేలా మహానాడు విజయవంతానికి మంత్రులు, ఎమ్మెల్యేల మాస్టర్ ప్లాన్ మంత్రుల హైలెవల్ మీటింగ్ పక్కా ప్లాన్‌తో సిద్ధమైన నేతలు నెల్లూరులో నిర్వహించనున్న మహానాడు పై మంత్రులు, ఎమ్మెల్యేలు శనివారం ఆర్ అండ్ బిగెస్ట్‌హౌస్‌లో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొని మహానాడు వేదిక ఖరారు, బహిరంగ సభ స్థలం, వాహనాల పార్కింగ్ మరియు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చే అతిథులకు, కార్యకర్తలకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై సుదీర్ఘంగా చర్చించారు. నెల్లూరు జిల్లా ఇచ్చే ఆతిథ్యం రాష్ట్రస్థాయిలో ఒక మైలురాయిగా నిలిచిపోయేలా, మహానాడును కళ్లుమిరుమిట్లు గొలిపే రీతిలో విజయవంతం చేసేందుకు నేతలందరూ సమన్వయంతో భారీ ప్రణాళికను సిద్ధం చేశారు.

## మత్స్యకారు కుటుంబాటకు అండగా ఉంటా

**కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి**



**కావలి, మే 2 ప్రభాతవార్త** మత్స్యకారులకు ఎల్లవేలలా అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో శ్రీశ్రీశ్రీపెదపార్వతమ్మ శ్రీపోలేరమ్మ శ్రీ సీతాలాంబ, శ్రీ పోతురాజు, విమానకలశ,శ్రీ నబీశీల సహిత గవిటి దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గవిటి దేవతల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మత్స్యకారుల మద్దతు ఎంతో కీలకమైందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో తుమ్మలపెంట రోడ్డు పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలో ప్రజలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పెద్దపట్టపాలెం నుంచి రుద్రకోట హైవే వరకు కొత్త రహదారి నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుడుతామని తెలిపారు. మత్స్యకారుల కాలనీల్లో మరిన్ని రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. అల్లిగుంటపాలెం నుంచికొత్త సత్రం క్రాస్ రోడ్డు వరకు నూతన రహదారి నిర్మాణం చేపడుతామని ఆ రహదారి పూర్తియితే కేవలం ఆరు కిలోమీటర్లు దూరంలోనే కావలికి చేరుకునే సౌకర్యం కలుగుతుందని వివరించారు. మత్స్యకారుల నిర్వహించే గ్రామాల్లో మౌళిక వసతులను వెంటనే కల్పిస్తామని ప్రోత్సహించేందుకు సొంత నిధులతో త్వరలో బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ పోటీలలో మొదటి బహుమతికి రూ.లక్ష, రెండవ బహుమతికి రూ.75వేలు, మూడో బహుమతికి రూ.50వేలు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇళ్లే లక్ష్యం..

**- నెల్లూరులో చెన్నై దొంగ అరెస్ట్ - రూ. 2.10 లక్షల విలువైన వెండి వస్తువులు స్వాధీనం**



**నెల్లూరు క్రైమ్, మే 2, ప్రభాతవార్త** నగరంలోని తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతరాష్ట్ర నేరస్థుడిని నవాబ్‌పేట పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు 850 గ్రాముల బరువు కలిగిన రూ. 2.10 లక్షల విలువైన వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ వేణుగోపాల్ రెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. నవాబ్‌పేట పరిధిలోని వివర్స్ కాలనీకి చెందిన గుండాల వెంకటేశ్వర్లు గత నెల 27వ తేదీన తన ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి హైదరాబాద్‌లోని కుమార్తె వద్దకు వెళ్లారు. అదే రోజు రాత్రి తాళం వేసి ఉన్న ఇంటిని గమనించిన నిందితుడు, తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో ఉన్న వెండి గిన్నెలు, దీపారాధన కుందెలు, హారతి పళ్లెం, విగ్రహాలతో సహా మొత్తం ఒక కేజీ వెండి వస్తువులను అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు బాన డేవిడ్ (39) అసలు నివాసం చెన్నై అయినప్పటికీ, ప్రస్తుతం ముత్తుకూరు మండలం కప్పలదొరువు గ్రామంలో ఉంటున్నాడు. ఇతను రాత్రి సమయాల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడేవాడు. దొంగిలించిన వెండి వస్తువులను ఎవరికీ అనుమానం రాకుండా కరిగించి, కడ్డీలుగా మార్చి విక్రయించేవాడు. విలాసాలకు, చెడు అలవాట్లకు బానిసైన డేవిడ్, సులభంగా డబ్బు సంపాదించేందుకే ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల ఆదేశాల మేరకు.. అడిషనల్ ఎస్పీ సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో నవాబ్‌పేట సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ భోజ్యా నాయక్ తన సిబ్బందితో కలిసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. శనివారం ఉదయం పాత చెక్ పోస్ట్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. వేగంగా స్పందించి కేసును ఛేదించిన సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై భోజ్యా నాయక్, కానిస్టేబుళ్లు రత్నం, వేణు, చంద్ర, మస్తానయ్య, గౌస్‌లను ఏఎస్పీ దీక్ష ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్సీ నాగబాబును కలిసిన జనసేన నేతలు



**కోవూరు, మే2 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నాగబాబును హైదరాబాద్‌లోని వారి నివాసంలో శనివారం కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు ప్రత్యేకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్‌బాబు, గాదిరాజు జీవన్ కృష్ణ, తదితరులు ఉన్నారు.

## గత వైసీపీ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డ్ ఏమి చేసేదో, చేసిందో ఎవరికి తెలిసేది కాదు

**- అబ్దుల్ అజీజ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అయ్యాక ఎన్నో సంస్కరణలు తెచ్చారు**
**- వక్ఫ్ బోర్డు 500 మంది పేద ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్య అందించబోతుంది**
**- మే 24 న టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు**
**- మంచి పనులు చేస్తున్న వారిని విమర్శించడం సరికాదు**
**- ముస్లిం సమాజాన్ని విద్యలో ప్రోత్సహిస్తున్న అబ్దుల్ అజీజ్ కు నా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి**
**- జగన్ మోహన్ రెడ్డి తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పూర్తి చేయలేకపోయారు**
**- పూర్తి చేయకపోగా 10 కోట్లు దారి మళ్లించారు**
**- మైనారిటీ శాఖ మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్**



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ శాఖ మంత్రివర్యులు నాశ్యం మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఏమి చేస్తుందో ఎవరికి తెలిసేది కాదని, అబ్దుల్ అజీజ్ చైర్మన్ అయ్యాక ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని మైనారిటీ శాఖా మంత్రి నాస్యం మహమ్మద్ ఫరూక్ అన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితుల్లో ఉన్న ముస్లిం సమాజానికి తాలిం ఏ హునర్ పేరుతో ఉచిత కార్పొరేట్ విద్య అందించాలన్న మంచి ఆలోచన ఆయనకు వచ్చిందని ఇటువంటి మంచి దృక్పథంతో అజీజ్ ముందుకు సాగడం సంతోషమని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాక్ ఓపెన్ చేసి ఎంతోమందికి డిజిటల్ శిక్షణ అందించి ఉన్నత స్థానాలకు చేర్చారని అన్నారు. మహిళలను ప్రోత్సహించాలని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. అబ్దుల్ అజీజ్ యువ నాయకత్వంలో ముస్లిం సమాజానికి ఎంతో మంచి జరుగుతుందని అన్నారు. నెల్లూరులోని వక్ఫ్ బోర్డు స్థలంలో అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారని ఇది ఎంతో మంచి పరిణామం అని అన్నారు. మొన్న జరిగిన డీఎస్సీ పరీక్షల్లో 11.5 ముస్లింలు ఉత్తీర్ణత సాధించాలని అందులో 45 శాతం మంది మహిళలేనని అన్నారు. పేదరికంలో ఉన్న ముస్లిం సమాజాన్ని విద్యలో ప్రోత్సహిస్తున్నందుకు సంతోషమని అబ్దుల్ అజీజ్ కు తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఉన్న పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళిన యాత్రికులు లగేజ్ వల్ల విషయంలో ఇబ్బంది పడ్డారని విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడు ప్రతి హజ్ యాత్రకు 13800 రూపాయల నష్టపరిహారం అందజేశారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కడపలో హజ్ హౌస్ నిర్మించామని ఎన్నికల కోడ్ వల్ల నిర్మాణం ఆలస్యమైందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో హజ్ హౌస్ పూర్తి చేయలేకపోయారని, పూర్తి చేయకపోవడమే కాక హజ్ హౌస్ కేటాయించిన 10 కోట్లను దారి మళ్లించేసారని అన్నారు. అజీజ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అయ్యాక వ్యవస్థ గాడిలో పడిందని మంచి పనులు చేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో అజీజ్ పై వైసీపీ నాయకులు అర్థ రహిత విమర్శలు చేస్తున్నారని తమ హయాంలో ఏం మంచి చేశారో చెప్పుకోవాలి కానీ మంచి చేసే వాళ్ళని విమర్శించడం సరికాదని అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, తాలిం ఏ హునర్ పేరుతో పేద ముస్లిం విద్యార్థులకు నూతన విద్యా పథకాన్ని ప్రారంభిస్తున్నామని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి, ఆంధ్రప్రదేశ్ నివాసులై ఉండి, 10 వ తరగతి లో 75 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కర్నూలు, నెల్లూరు, విజయవాడ, వైజాగ్ జిల్లా కేంద్రాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని. టాలెంట్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుందని తెలిపారు. పదవ తరగతి సిలబస్ నుండి నాచురల్ సైన్స్ ఫిజికల్ సైన్స్ మ్యాక్స్ కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ నుంచి పరీక్ష ఉంటుంది అన్నారు. టాలెంట్ టెస్ట్ లో మెరిట్ 250 మంది విద్యార్థులకు ఐఐటీ జేఈఈ మెయిన్స్ నీట్ లక్ష్యంగా పూర్తి ఉచిత రెసిడెన్షియల్ జూనియర్ ఇంటర్మీడియట్ విద్య అందిస్తామని పేర్కొన్నారు. రెండవ సంవత్సరం నుంచి 500 మంది విద్యార్థులకు జూనియర్ మరియు సీనియర్ ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యను అందిస్తాం. వారు ఎలా చదువుతున్నారు వారి ప్రోగ్రెస్ ఎలా ఉంది అన్న విషయాలపై వక్ఫ్ బోర్డ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది అని తెలిపారు.

## రికార్డుస్థాయిలో జిల్లాలో 72వేల జనసేన ఉద్యమి సభ్యత్వాల నమోదు

**- జిల్లా నేతలను అభినందించిన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు**



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త-విద్య :** గతంలో ఎప్పుడు లేని విధంగా ఈఏడాది జిల్లాలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమెదు 72 వేల పైచిలు దాటింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో జిల్లా జనసేన నేతలు జనసే పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబును మర్యాదపూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు నాగబాబును శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతోపాటూ అరుదైన కొండపల్లి బొమ్మల ప్రతిమలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లాలో పార్టీబలోపేతం కోసం తాను చేసిన 4000 వేల కార్యక్రమాలకు సంబందించిన 1800 పేజీల ఐదు పుస్తకానలు నాగబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతు రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సారధ్యంలో నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా 72000 సభ్యత్వాల నమోదును చేయటం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో జనసేన నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు చూపిన అంకితభావం, కృషి అభినందనీయమన్నారు. సభ్యత్వాల నమోదు పెరగటడమంటే పార్టీపై ప్రజలకు నమ్మకం పెరగటమేనని, రానున్న రోజుల్లో కమిటీలు , ప్రజలకు మరింత చేరువై మరింత బలోపేతం చేయ్యాలని కోరారు. గునుకుల కిషోర్ మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నేడు నాగబాబును కలవటం, జిల్లాలో 72వేల సభ్యత్వాలు నమోదు చేయటం సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై పూర్తి స్థాయిలో విశ్వాసం ఉందని, పారీట అధిష్టానం నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. గతంలో కూడా అధికారులతో పోట్లాడి మరీ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డామని, అదికారంలో ఉన్నా కూడా తామెప్పుడు ప్రజా బాటేనని స్పష్టంచేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటి వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివకృష్ణ, బ్లూబోర్ట్స్ సంస్థ అధినేత వేముల శివకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, వీల్స్ ఆన్‌ఐ ప్రతినిధి చిత్తూరు బాలాజీ, కార్స్ 24 నిర్వాహకులు కర్రెద్దుల అశోక్, నాయకులు జమీర్, చదలవాడ హరీష్, ఆయన సతీమణి మృదుల, జీవన్, చంద్రనీల్, మాభాష, అనిల్, రామారావు, ఇంద్ర, నరేష్, సాయి, సురేంద్ర, నందిని, రాధమ్మ, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన నిర్వాసితులతో గ్రామ సభ



**దగదర్తి, మే 2, ప్రభాతవార్త** మండల పరిధిలోని దామవరం కేకే గుంట విమానాశ్రయంలో భూములు కోల్పోయిన నిర్వాసితులతో గ్రామ సభను కావలి ఆర్డీవో ఎలేషా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 1,2,3,4లో మొత్తం 418 సెంట్లు సంబంధించి కొంత కోర్టు కేసులు నడుస్తున్నాయని 91 ఎకరాలు మాత్రమే కోర్టు ఎటువంటి కేసులు లేనందున 91 ఎకరాలకు సంబంధించి 36 మందిని గుర్తించామని వారు తెలిపారు. ఈ 36 మంది పేర్లను గ్రామ సభలో చదవడం జరిగిందన్నారు. వీటిలో 15 కుటుంబ సభ్యుల మధ్య సమస్య ఉండడంతో 15 పేర్లను ఆపడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పేర్లను పంచాయతీ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా గాని ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఏడు రోజులు టైం ఇస్తున్నామని 7 రోజుల్లో ఆర్డీవో కార్యాలయంలో సమస్యను తెలుపుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాజర్, ఆర్ఐ ప్రియాంక, వీఆర్వో వేణు, సర్వేయర్ పవన్, వీఆర్ఏలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు నాణ్యమైన విత్తనాలను సిద్ధం చేయండి

**– వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి**



**నెల్లూరు అగ్రికల్చర్, మే2, ప్రభాతవార్త :** డీలర్లంతా అవసరానికి తగినట్లు మంచి నాణ్యత కలిగిన విత్తనాలను సిద్ధం చేసుకుని రైతులకు సకాలంలో అందించాలని జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి ఆదేశించారు. నెల్లూరు లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాల యంలో శనివారం విత్తన ఉత్పత్తి దారులు, సెంట్రల్ సీడ్ లైసెన్సు కలిగిన డీలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్‌కి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నందున డీలర్లు అందరూ అవసరమైన మోతాదులో నాణ్యత కలిగిన విత్తనాలను సిద్ధం చేసుకుని రైతులకు సకాలంలో అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే విత్తన కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా బిల్లులు జారీ చేయాలని సూచించారు. రైతులు కూడా బిల్లులు భద్రంగా ఉంచుకుని విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత స్వయంగా మొలక శాతాన్ని పరీక్షించుకున్నాక నార్లు పోసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సుమారు మూడు లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టే అవకాశం ఉందన్నారు. అందుకోసం 75 వేల క్వింటాళ్ల విత్తనం అవసరం కాగా జిల్లాలో డీలర్ల దగ్గర 60వేల క్వింటాళ్లు, ఏపీ సీడ్స్ వద్ద 11 వేల క్వింటాళ్ల విత్తనం సిద్ధంగా ఉందని తెలియజేశారు. రైతులు అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్లను, సచివాలయాలలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.

## వింజమూరు నూతన ఎస్సైగా ఉమామహేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



**వింజమూరు, మే2, ప్రభాతవార్త :** వింజమూరు మండల పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.ఉమామహేశ్వరరావు శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి నెల్లూరు జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వింజమూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సర్కిల్ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ విధి నిర్వహణ చేస్తానని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా పారదర్శకమైన సేవలు అందిస్తామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఉమామహేశ్వరరావుకు పోలీసు సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

## చదువుల తల్లి దీవెనలతో..లక్ష్యం దిశగా ఎంసెట్ విద్యార్థులు



**వింజమూరు, మే2 ,ప్రభాతవార్త :** ఎంసెట్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య ఎంసెట్, నవోదయ, సైనిక అకాడమీ లోశనివారం ప్రత్యే కపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ బి.సురేందర్ రాజు సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంసెట్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏవో నరేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులందరూ జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ దేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అర్చకులు ఫణి కుమార్ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపిస్తూ, అమ్మవారి కరుణాకటాక్షాలు ఉంటే విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్య సాధనలో విజయం సాధించాలని కోరుతూ అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకతో అకాడమీలో ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంది. ఇనిస్టిట్యూషన్ అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొ న్నారు.

## చింతవరంలో ఉచిత ఖత్నా కార్యక్రమం



**చిల్లకూరు, మే 2, ప్రభాతవార్త :** చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలో నిరుపేద ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నా (ఒడుగులు) కార్యక్రమాన్ని శనివారం ముతవల్లీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గూడూరు నియోజకవర్గ ముతవల్లి కమిటీ అధ్యక్షులు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ అబ్దుల్ రహీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధికంగా నిరుపేద ముస్లిం సోదరులు ఉన్నారని, వారి పిల్లలకు ఖత్నా చేయించాలంటే కనీసం ఐదు నుండి పదివేల రూపాయల వరకూ ఖర్చవుతుందన్నారు. ఈ మొత్తాన్ని ముస్లిం పేద కుటుంబాలు ఖర్చు పెట్టే స్థితిలో లేరన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత మూడేళ్లుగా చింతవరంలో ముతవల్లి కమిటీ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచితంగా ఒడుగులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఖత్నా కార్యక్రమం నిర్వహించేందుకు అవకాశం కల్పించడం పట్ల ఆ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. రేస్ స్కూల్ కరస్పాండెంట్ బాల చెన్నయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ముస్లిం పిల్లలకు తమ స్కూల్లో ఉచితంగా విద్యనందిస్తామని ప్రకటించారు. అలాగే లాభాపేక్షకు చోటులేకుండా పేద కుటుంబాల పిల్లలకు తక్కువ ఫీజులతో విద్య అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనంతరం నెల్లూరు నుండి విచ్చేసిన వైద్యులు లతీఫ్ 20 మంది చిన్నారులకు ఖత్నా చేశారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీమ్, జీలాని బాషా, మోలా, అమీరుద్దీన్, షబ్బీర్, చినిగిషా, సుబహాన్, డాక్టర్ లతీఫ్ చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివిఏలకు స్మార్ట్ ఫోన్‌లు వితరణ



**గూడూరు, మే 2, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం లో వెలుగు ప్రాజెక్టులోని వివిఏలకు 5 జి మొబైల్స్‌ను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అందజేశారు. పలు అంశాల గురించి చర్చిం చారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వెలుగు ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించి మహిళలకు రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి లేదని అన్నారు. అలాగే వెలుగు ప్రాజెక్టులో ఎంతో మంది ఉద్యోగాలు పొంది జీవనం సాగిస్తున్నారని మహిళల అభివృద్ధికి టిడిపి పార్టీ ముందుంటుందని అన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఉచిత గ్యాస్, బస్సు ప్రయాణం కూటమి ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, రహీం, మట్టం శ్రావణి రెడ్డి, కిషోర్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, నరసింహులు, లీలావతి,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**మర్రిపాడు,మే2,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నెల్లూరు -ముంబాయి జాతీయ రహదారిపై జిల్లా సరిహద్దు ప్రాంతంలో శుక్ర వారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదంలో మృతిచెందాడు. మృతిచెందిన వ్యక్తి అనంతసాగరం మండలం చిలకలమర్రి గ్రామానికి చెందిన కాటంరెడ్డి సుమంత్‌రెడ్డిగా పోలీసులు గుర్తించారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:**ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో పలు మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం ఉదయం 8నుండి12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతు ంది అని పట్టణ ఎఇ జమీల బేగం తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## గూడ్స్ రైలు ఢీ.. వృద్ధురాలు మృతి

**కోవూరు,మే2 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు రైల్వే స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం గూడ్స్ రైలు కింద 65 సంవత్సరాలు వయస్సు కలిగిన మహిళ మృతిచెందింది.ఈ మేరకు సమాచారం అందుకున్న కావలి జీఆర్‌పీ ఎస్సై కె. వెంకటరావు సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. సదరు మహిళ మెరూన్ కలర్ జాకెట్, ఆరెంజ్, ఎరుపు, తెలుగు రంగులతో కూడిన చీర, ఎరుపు లంగా ధరించి ఉందన్నారు. అదేవిధంగా ఆర్థో కేర్ కంపెనీకి చెందిన గ్రీన్ కలర్ చెప్పులు కూడా ధరించి ఉందన్నారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులను 9247575637 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన శివుని



**కోవూరు,మే2 ప్రభాతవార్త :**కోవూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన బాలరాజు వెంకటేశ్వరరాజు కుమారుడు శ్రీకాంత్ వర్మ వివాహరి సెప్షన్‌కు శనివారం జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసిం హులురెడ్డి హాజరై వధూవరులను పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినం దించారు.

# అరుణమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట మే 2 ప్రభాతవార్త :** బోగోలు మండలం టిడిపి నాయకుడు, నాగులవరం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు సతీమణి అరుణమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకు ంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డిశనివారం బేతనీయపేటలో వారి నివాసానికి వెళ్లి అరుణమ్మను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని, పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోగోలు టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్,ఐటీడీపీ అధ్యక్షుడు గోచిపోతల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త స్తంభం ఏర్పాటు

**– 'వార్త'కు స్పందన**



**కోట, మే 2 ప్రభాతవార్త :** కోట మండలం ఊనుగుంటపాలెం-మైక్రోటవర్ కాలనీ రోడ్డు మార్గంలో విద్యుత్ స్తంభాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ నేపథ్యంలో 'కూలే స్థితిలో విద్యుత్ స్తంభం-ఆందోళనలో ప్రజలు' అనే కథనం 'వార్త' దినపత్రికలో ప్రచురితం కావడం ఆ శాఖ డిఇ స్పందించారు. ఆ మేరకు ఏఇ శశికళ శనివారం దగ్గరుండి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## సాగరంలో పక్కాగా గస్తీ

**– నాలుగు స్పీడ్ బోట్లు కొనుగోలు చేయనున్న ప్రభుత్వం**



**కోట, మే 2 ప్రభాతవార్త :** జిల్లాలోని తీరంలో ఎనిమిదేళ్లుగా మెరైన్ పోలీసుల గస్తీ పడకేసింది. కేంద్రప్రభుత్వం కేటాయించిన మూడు స్పీడ్ బోట్లు దెబ్బతిని మూలన పడటమే ప్రధానకారణం. తీరప్రాంతంలో బీచ్ పర్యాటకం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. తమిళనాడు నుంచి తీరప్రాంత జాలర్లు ఇక్కడ సముద్రంలోకి వచ్చి చేపల వేట సాగిస్తుండటంతో స్థానిక మత్స్యకారులకు ఉపాధి దెబ్బతింటోంది. పర్యాటకుల భద్రతను పటిష్టం చేయడంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి జాలర్ల చొరబాటును అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నాలుదు స్పీడ్ బోర్టు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో రెండు బోట్లు నెల్లూరు జిల్లాకు, మరో బోటు బాపట్ల జిల్లాకు, మరో బోటు ప్రకాశం జిల్లాకు కేటాయించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి సముద్రంలో గస్తీ నిలిచిపోయింది. మెరైన్ పోలీసు వ్యవస్థ ఉన్నా లేనట్లుగా మారింది. సముద్ర స్నానం చేస్తూ ఎవరైనా ప్రమాదవశాత్తు నీట మునిగితే సిబ్బంది సత్వరమే స్పందించి రక్షించడానికి అవకాశం లేకుండాపోయింది. పర్యాటకులు సముద్రంలో గల్లంతయితే మత్స్యకారుల పడవల్లో మెరైన్ పోలీసు సిబ్బంది, సివిల్ పోలీసులు గాలింపు చర్యలు చేపడతారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల సమయంలో సత్వరమే సహాయక చర్యలు చేపట్టడానికి సాగరంలో గస్తీ నిర్వహించేందుకు బహుళ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నాలుగు బోట్లను ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు నీతి విలువల బోధన



**కొడవలూరు,మే2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు కార్యక్ర మాన్ని నిర్వహి ంచారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా గ్రంథాలయంలో ప్రతిరోజూ వివిధ శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటల వరకు గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మోరల్ వాల్యూస్, క్రమశిక్షణ, మంచి అలవాట్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే తెలుగు నీతి కథలను చదివించి, వాటిని వ్రాయించడంతో పాటు కథల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైతిక విలువలు పెంపొందించే ప్రయత్నం చేశారు.తదుపరి కారమ్స్, కప్స్ గేమ్స్ నిర్వహించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యా సంబంధిత కార్యక్రమాల్లో ఆసక్తిగా పాల్గొన్నారు.

## మండలంలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**విడవలూరు, మే 2, ప్రభాతవార్త :** పియం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, వావిళ్లకు చెందిన విద్యార్థిని తాతా ఇందూష పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు–2026 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ప్రథమ స్థానం, విడవలూరు మండల ద్వితీయ స్థానం సాధించింది. ఆమె 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థినిని కావలి ఉపవిద్యాశాఖాధికారి శ్రీ మారెళ్ళ హరిప్రసాద్, తాతా రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్ వై. చెంచురామయ్య దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించిన ఇందూష ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు తాతా శ్రీనివాసులు, శ్రీప్రియ ఆనందం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఇందూషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జలధార-జలభారతి పనులు వేగవంతం చేయాలి

## ఎంపీడీవో వెంకట సుబ్బారావు



**కొడవలూరు, మే 2, ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు జలధార–జలభారతి పథకంపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వేసవికాలంలో ప్రతి నీటి బొట్టును సంరక్షి ంచేలా చెరువుల అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచి ంచారు. చెరువులకు సంబంధించిన టార్ షెడ్ పనులను యాప్లో నమోదు చేసి, ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసి జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపితే వెంటనే మంజూరు అవుతాయని అధికారులకు తెలిపారు. అందువల్ల పనుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీల పరిధిలో పైప్లైన్ లీకేజీలను వెంటనే అరికట్టాలని సూచించారు. గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి ప్రజలకు సురక్షి తమైన మంచినీరు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఈసీ సోఫియా, టెక్నికల్ అసిస్టెంట్ సుప్రజాతో పాటు వివిధ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గ్రంథాలయాల్లో అనేకమంది మహనీయుల జీవిత చరిత్రలతో పాటు చరిత్ర పుస్తకాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు రంగారెడ్డి తెలిపారు. శనివారం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు గ్రంథాలయానికి సంబంధించి పలు విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పుస్తక పఠనం చేయడం ద్వారా విద్యార్థులకు మేదస్సు మరింత ద్విగుణీకృతం అవుతుందన్నారు.ఈ సందర్భంగా పిల్లల చేత డ్రాయింగ్ ప్రాక్టిస్ నిర్వహించారు. ఈ వేసవిలో విద్యార్థులు బయట తిరగకుండా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి తెలిపారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి





**కోవూరు, మే2 ప్రభాతవార్త :** ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో చేపడుతున్న పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసప్రసాద్ అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ కూలీల శాతాన్ని ఘనసీయంగా పెంచాలన్నారు. మండలానికి ఇచ్చిన లక్ష్యాలకు తగ్గట్టుగా ఉపాధి శ్రామికులకు పని కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పని జరిగే ప్రాంతంలో వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాలను ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్, తదితరులు ఉన్నారు.

# నృసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీశైలం దేవస్థానం

**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి శ్రీశైలం దేవస్థానం వారు శనివారం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలం దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన అర్చక స్వాములకు కోన దేవస్థానం అధికారులు స్వాగతం పలికి వారికి స్వామి వారి ప్రత్యేక దర్శనం, పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన రెడ్డి,ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, వినోద్ స్వామి తదితరులున్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరానికి మంచి స్పందన



**విడవలూరు, మే 2 ప్రభాతవార్త :** శాఖ గ్రంథాలయం విడవలూరులో శుక్రవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠన ప్రాముఖ్యత, గ్రంథాలయ ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ నిరూప మాట్లాడుతూ.. వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో శిబిరానికి పంపించి వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని కోరారు.
శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చేనేత ఆణిముత్యం సాయి అపర్ణ



**కోవూరు, మే2 ప్రభాతవార్త :** పేదరికంలో పుట్టినా ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన చేనేత ఆణిముత్యం సాయి అపర్ణ అని ఆంధ్రప్రదేశ్ చేనేతల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేవీ శేషయ్య తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. సాయి అపర్ణ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో రెండవ స్థానం కోవూరు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా శనివారం ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి సన్మానించి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాష్ట్ర చేనేత ఉద్యోగుల సంఘం ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సంపూర్ణ సహకారంతో ఆ విద్యార్థిని ఎంతవరకు చదువుకున్నా అంతవరకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎప్పుడు ఏ సమయంలో తమ సలహా కావాలన్నా పొందవచ్చన్నారు. జిల్లాలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు సంక్షేమ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారన్నారు. అటువంటి వారు ఈ జిల్లాకు దొరకడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఇప్పటికే వారు ఊహించని విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అగ్రస్థానంలో ఉన్నారని, ఇటువంటి వ్యక్తులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో చేనేతల అభివృద్ధికి పాటూరు , గుమ్మలదిబ్బలో క్లస్టర్ ఏర్పాటుకు వీపీఆర్ దంపతులు చేసిన కృషి నిరుపమానం అన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి తల్లిదండ్రులు సమస్యల్లో కూరుకుపోయి ఉన్నా అమ్మమ్మ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఆ విద్యార్థి చదువు ఆగిపోకుండా చొరవ తీసుకోవడం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, పులి సురేష్, ఎం. శివకుమార్, బి. రమణయ్య, టి. వెంకటేశ్వర్లు, కె. వెంకటసుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

## కోవూరు నియోజకవర్గంలో 806 చేనేతలకు ఉచిత విద్యుత్



**కోవూరు, మే2 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని 806 చేనేత కుటుంబాలకు మగ్గాలపై విద్యుత్ రాయితీ ఏప్రిల్ నెల నుంచే అమలు అయిందని, కోవూరు నియోజకవర్గ చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి పి. ప్రసాద్‌రావు తెలిపారు. ఈ మేరకు గుమ్మలదిబ్బలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుంచి చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. ఇది చేనేత కుటుంబాలకు భారీ ఉపశమనం అని ప్రతి నెల 200 యూనిట్ల వరకు చేనేతలకు ఉచితమన్నారు. నెలకు సుమారు 1200 రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి మంచి అవకాశాలను చేనేత కార్మికులు పూఇర్తస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న చేనేత మరమగ్గాలకు పవర్ లూమ్స్‌కు ఈ ఉచిత విద్యుత్ పూర్తిగా వర్తిస్తుందన్నారు. ఇందుకు ప్రత్యేకంగా చొరవ చూపిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి తమ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## నేటి నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు



**కోవూరు, మే2 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు జనార్ధనం నాగరాజాచార్యులు తలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈఉత్సవాలకు భక్తులు హాజరై స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి డిఇఒ అభినందన



**దుతల్లూరు మే 2 ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన పదోవత తరగతి ఫలితాల్లో 594 మార్కులతో జిల్లా స్దాయిలో ప్రతిభ చాటిన దుత్తలూరు ఏపి మోడల్ స్కూల్ విద్యార్ధిని చెరుకూరి కరీనాను జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలాజిరావు అభినందించారు. శనివారం నెల్లూరు లోని విద్యాశాఖ కార్యాలయంలో విద్యా ర్ధిని కరీనాను, విద్యార్ధిని తండ్రి కాజా రంతుల్లాను శాలువాలతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్దాయిలో రెండోవ స్దానంలో నిలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ ఫాజల్‌ఆలీ, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## కోనలో శ్రీవారికి వైభవంగా వసంతోత్సం.. చక్రస్నానం

## ..స్వామి వారి మూలమూర్తికి అభిషేకం





**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా శనివారం స్వామి వారికి వసంతోత్సవాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి,అమ్మవార్లకు వసంతో త్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉపకమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, ఇతర అర్చక స్వాములు, భక్తులు,సేవా కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగురంగుల వసంతాలను చల్లుకొన్నారు. ఛైర్మన్,ఇఒ, అర్చకులు గిరిజన మేళాలు వాయిస్తూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. అనంతరం స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను,స్వామి వారి చక్రతళ్వార్‌ను స్వామి వారి ఉద్యానవన మండపంలోకి తీసుకోని వచ్చి అక్కడ స్వామి అమ్మవార్లకు, పలు రకాలైన అభిషేకాలు, కళశాభిషేకాలు నిర్వహించారు.తదుపరి స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారి చక్రతళ్వార్‌కు పూజలు నిర్వహించి చక్రస్నానం నిర్వహించారు. స్వామి వారి చక్రతాళ్వార్‌తో పాటు ఛైర్మన్,ఇఒ,అర్చక స్వాములు,సేవా కమిటీ సభ్యులు, భక్తులు గోవింద నామస్మరణలు చేస్తూ చక్రస్నానాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామి వారి మూలమూర్తికి అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ,రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, సేవా కమిటీ సభ్యులు, పీర్ల సోమయ్య,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి,మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## పించన్లపేరుతో కూటమి ప్రభుత్వం డ్రామాలు : కాకాణి



**మనుబోలు మే 2 ప్రభాతవార్త :** పింఛన్ల పంపిణీ పేరుతో కూటమి ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. మనుబోలు మండలం సీనియర్ జర్నలిస్టు జగదీష్‌బాబు మాతృమూర్తి సుగుణమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం జగదీష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాన్నారు. ఆకుటుంబానికి తాను అండగా నిలుస్తానన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాలు అమలు కావడం లేదన్నారు. పెన్షన్ పంపిణీ చేస్తున్నారు తప్ప మరి పథకాలు కాలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, బాస్కర్‌గౌడ్, మహేంద్ర ,కమ లాకర్‌రెడ్డి, తులసీరామ్‌యాదవ్, బొమ్మిరెడ్డి మహేష్‌రెడ్డి, గుంజి రమేష్, రావుల ఇంద్రసేనాగౌడ్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధితురాలికి ఇంటి వద్దే పెన్షన్

– ఇంజనీరింగ్ అసిస్టెంట్ సేవకు ప్రశంసలు



**చేజర్ల, మే 2, ప్రభాతవార్త :** చేజర్ల మండలం నెర్సూరు గ్రామ పంచాయతీకి చెందిన పెన్షనర్ దాడిబత్తిన అరుణమ్మ పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం నెల్లూరులో నివసిస్తున్నారు. ఆమె స్వయంగా వచ్చి పెన్షన్ తీసుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం అందించే సేవలను ఆమెకు చేరవేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నెర్సూరు గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అరుణ బాధితురాలి పరిస్థితిని గుర్తించి స్వయంగా నెల్లూరుకు వెళ్లి ఆమె నివాసంలోనే పెన్షన్‌ను అందజేశారు. ఆమె సేవా దృక్పథం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వారి వద్దకే వెళ్లి సేవలు అందించడం ద్వారా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల తన నిబద్ధతను అరుణ చాటి చెప్పారని గ్రామస్తులు, ఉన్నతాధికారులు అభినందించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో పని చేస్తున్న సచివాలయ సిబ్బంది ఇలాంటి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. కొండాపురం మండలంలోని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అచ్చాల నారాయణరెడ్డి సూచన మేరకు బాధితురాలికి పెన్షన్ అందజేసినట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరుణ తెలిపారు.

## తడకలూరు ఎస్టీ కాలనీ మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



**దగదర్తి, మే 2, ప్రభాతవార్త :** దగదర్తి మండలం తడకలూరు గ్రామం ఎస్టీ కాలనీ నందు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.అంసుధర్ సందర్శించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి లార్వా, ఫీవర్ ని పరిశీలించారు. ఎటువంటి జ్వరం కేసులు నమోదు కాలేదు. ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల వచ్చిన జ్వరాలను అని వైరల్ జ్వరాలు ఏమీ లేవని ఉన్నట్లు ప్రచారం చేయటం సత్యదూరం కాదని ప్రజలను అధికారులను ఇబ్బందులను పెట్టడం సబబు కాదని చెప్పారు. కాచి చల్లార్చిన నీరు తాగమని ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఎండలో ఎక్కువగా తిరగకూడదని, వడదెబ్బకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఇంట్లోనే, చెట్ల కింద ఉండాలని తెలియజేశారు. దాంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామస్తులకు ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.అరేఖ్య, ఓ.జయరాములు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, పి.నాగరాజు యూనిట్ ఆఫీసర్, ఎన్.చంద్రశేఖర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్.విజయమ్మ, హెల్త్ సూపర్వైజర్ రవీంద్ర, ఏఎన్ఎం ఎంఎల్‌హెచ్‌పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటిచూపు కోల్పోయిన యువకుడికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అండ

– రూ.50వేలు ఆర్థిక సాయం అందజేత



**ఇందుకూరుపేట, మే 2, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపేందుకు స్థానిక శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకోలేకపోతున్న ముదివర్తిపాలెం గ్రామానికి చెందిన యువకుడికి అండగా నిలిచి, తక్షణ సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని ముదివర్తిపాలెం గ్రామానికి చెందిన గడ్డం శామ్యూల్, కామమ్మ దంపతుల కుమారుడు కిరణ్ గత రెండు సంవత్సరాలుగా కంటి చూపు సమస్యతో బాధపడుతున్నాడు. రెండు కళ్ళు కనిపించకపోవడంతో ఆ యువకుడి జీవితం అంధకారంగా మారింది. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబం, తమ కుమారుడికి మెరుగైన వైద్యం చేయించే స్థోమత లేక , కంటి చూపు తిరిగి వస్తుందో రాదోనన్న ఆందోళనతో కాలం వెళ్లదీస్తున్నారు.

**నాయకుల చొరువ.. ఎమ్మెల్యే స్పందన :**

గత నెల 26వ తేదీన ముదివర్తిపాలెం గ్రామంలో ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకుడు నాగార్జున, కిరణ్ పడుతున్న ఇబ్బందులను గమనించి, ఆ విషయాన్ని యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కళ్యాణ్‌రెడ్డి వెంటనే స్పందించి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి బాధితుడి పరిస్థితిని వివరించారు. కిరణ్ వైద్యానికి అయ్యే ఖర్చులను భరించలేని స్థితిలో ఆ కుటుంబం ఉందని ఆమెకు విన్నవించారు. బాధితుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు నగదును మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేసి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

**నాగార్జునపై ప్రశంసల జల్లు :**

మండల పార్టీ అధ్యక్షులు పవన్ రెడ్డి, యువ కనాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, ఆ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన నాగార్జునను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో నాగార్జున చూపిన చొరువ స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడారు. తమ కుమారుడి వైద్యానికి సహాయం అందించిన ఎమ్మెల్యేకు, సహకరించిన నాయకులకు కిరణ్ తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

– విలేకర్ల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరిన మీడియా ప్రతినిధులు

**ఇందుకూరుపేట, మే 2, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా వి.కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి జగన్‌మోహన్‌రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ శనివారం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండల విలేకర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మురళిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విలేకర్లు మాట్లాడుతూ సమాజంలోని అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డిని అతి దారుణంగా హత్య చేయడం అమానుషమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ హత్యకు పాల్పడిన నిందితులను తక్షణమే గుర్తించి, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రాణాలను తెగించి పని చేస్తున్న విలేకర్లకు రక్షణ కరువైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విలేకర్ల రక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. విలేకర్లపై జరుగుతున్న దాడులు ఆగాలంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విలేకర్ల గోడును విన్న తహసీల్దార్ మురళి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులద్వారా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. పాత్రికేయులపై దాడులు జరగడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని తెప్పోత్సవం



**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన శనివారం రాత్రి స్వామి వారు ఉభయ దేవేరులతో కలసి పుష్కరిణిలో తెప్పపై విహరించారు. ఇందులో బాగంగా స్వామి వారి అలంకార మండపం నుండి స్వామి అమ్మవార్లను పుష్కరిణి వద్దకు పల్లకిలో తీసుకోని పలురకాలైన పుష్పాలు,విద్యుత్ దీపాలంకరణలో శోభాయమానంగా వెలిగిపోతున్న తెప్పపై స్వామి,అమ్మవార్లను ఉంచి ఉభయదారులైన మేడికోండ పద్మా మోహన్ చౌదరి,స్నేహ దంపతులు పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని తెప్పపై వున్న స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ఉభయదేవేరులతో తెప్పపై విహరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి,సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్యయాదవ్, పలువురు పాలకమండలి సభ్యులు,ఉభయదాతలు, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ఆలయ ముఖ్య అర్చక స్వామి శశి స్వామి పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## వైభవంగా నరసింహుని బంగారు గరుడ సేవ



**నెల్లూరు అగ్రికల్చర్, మే 2, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి బంగారు గరుడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. బంగారు గరుడ వాహనంపై ఊరేగుతూ స్వామి వారు భక్తులకు అభయ ప్రధానం చేశారు. ఉదయం నరసింహస్వామి వారికి మోహిని అలంకరణలో నిర్వహించిన గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ములుమూడికి చెందిన కాకాణి దశరథరామిరెడ్డి ఉభయకర్తగా వ్యవహారించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో అఖండ జ్యోతిని వెలిగించారు. స్వామివారు జ్యోతి స్వరూపుడుగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తదుపరి స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూలంగి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన నూనె మల్లిఖార్జున యాదవ్ ఆయన కుమారుడు నూనె రిషికేష్ యాదవ్‌లు ఉభయకర్తలుగా వ్యవహారించారు. రాత్రి వివిధ వర్ణాల పూలు సుగంధ ద్రవ్యాలతో సర్వాంగ సుందరంగా కొలువైన నరసింహ స్వామి వారు బంగారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చి కనువిందు చేశారు. కాకాణి నరహరి రెడ్డి, విజయ గౌరీ, వారి కుమారుడు భరత్ సింహారెడ్డి ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వ్యవహారించారు. బంగారు గరుడ సేవ సందర్భంగా శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి భక్త సేవా బృందం ఆధ్వర్యంలో తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నుంచి శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారికి నూతన గొడుగులను సమర్పించారు. దేవస్థానం ఛైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు.

## తాత్కాలిక హుండీల ద్వారా రూ.14,71,709



**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి ఏప్రిల్ 29 నుండి మే 2వ తేది వరకు తాత్కాలిక హుండీల ద్వారా రూ. 14,71,709 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఉప కమీషనర్ కోవూరు జనార్ధన రెడ్డి తెలిపారు. కోనలోని శ్రీవారి ఆలయం, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి ఆలయం, శ్రీ అంజనేయ స్వామిఆలయాల్లో ఏర్పాటు చేసిన క్లాత్ హుండీల లెక్కింపు శనివారం నిర్వహించగా ఈ రాబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు మిక్సి బంగారు ఆభరణాలు 000.079.015 మిల్లీ గ్రాములు, వెండి ఆభరణములు 001.400.000 వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా అసిస్టెంట్ కమీషనర్ డి. వెంకటేశ్వర్లు వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, సభ్యుడు పీర్ల సోమయ్య, ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ సత్యనారాయణ, ఎపిజిబి బ్యాంకు సిబ్బంది, తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలలో కరుణామయి సేవలు



**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం(కరుణామయి) వారు విస్తృతంగా సేవలు అందించారు. కోనకు వచ్చిన భక్తులకు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద ఎత్తున తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించారు. భక్తులకు కావలసిన సౌకర్యాలను ఆశ్రమ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్, పులిపాటి విజయ్ గోకుల్‌లు సిబ్బందితో కలసి పర్యవేక్షించారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయము, పోతిరెడ్డిపాళెం

కోవూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 తేది: 01.05.2026

### టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం గ్రామ పంచాయతీకి 2026-27 సం॥ నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేదీ : 11-05-2026 సోమవారం ఉదయం 11:00 గం నుండి మధ్యాహ్నం 3:00గం వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గం లకు అప్పటికి హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యలయం పనివేళలలో తెలుసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేదీ: 01.04.2026 నుండి 31.03.2027 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (6 ) మందిని, వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు (1) కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్ (1) చొప్పున మొత్తం (8) మందిని నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండర్ ) GO MS NO.551, Dt 27.03.1999 నిభంధనలకు లోబడియుండవలెను | ఒక్క పోస్టుకు రూ.200/- |

సం/- షేక్ నాయబ్ బాష, పంచాయతీ కార్యదర్శి, పోతిరెడ్డిపాళెం పంచాయతీ, కోవూరు మండలం

## గ్రామ పంచాయితీ కార్యాలయము, గంగవరం

కోవూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 తేది: 01.05.2026

### టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీకి 2026-27 సం॥ నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేదీ 13.05.2026 బుధవారం ఉదయం 11:00 గం నుండి మధ్యాహ్నం 3:00గం వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గం లకు అప్పటికి హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యలయం పనివేళలలో తెలుసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది. 01.04.2026 నుండి 31.03.2027 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలలో స్వీపర్ (1) పంపు ఆపరేటర్ (1) ఎలక్ట్రీషియన్ (1) చొప్పున మొత్తం (3 ) మందిని నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండర్ (షరతులు వర్తించును) GO MS NO.551, Dt 27.03.1999 నిభంధనలకు లోబడియుండవలెను | ఒక్క పోస్టుకు రూ.200/- |

సం/- షేక్ నాయబ్ బాష, పంచాయతీ కార్యదర్శి, గంగవరం పంచాయతీ, కోవూరు మండలం

## దండిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం.01/2026 టెండర్ ప్రకటన తేది: 02.05.2026

ఇందుమూలముగా విడవలూరు మండలం దండిగుంట గ్రామపంచాయతీలో తేదీ 01-04-2026 నుండి తేదీ 31-03-2027 వరకు ఒక సంవత్సర కాలం పరిమితితో ఈ క్రింది పోస్టులకు టెండర్లు దాఖలు పరచుకొనవచ్చును.

| వ. | వివరములు | పోస్టులు | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | PWS ఆపరేటర్స్ పోస్టులు (తేది 01-04-2026 నుండి తేది 31-03-2027 వరకు) | 1 | రూ.100/- |

పై టెండర్లను తేది 06-04-2026 బుధవారం ఉదయం 10.30 గంటలకు టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 4.00 గంటలకు సీల్డ్ టెండర్లు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేస్తున్న సమయంలో తెలుసుకొనవచ్చును. ఏదైనా ప్రభుత్వ శెలవు ప్రకటించిన ఎడల తదుపరి పని దినమునందు టెండర్లు స్వీకరించబడును.

సం/- ఓ.సుమంత్, దండిగుంట గ్రామ పంచాయతీ

## రామతీర్థం గ్రామ పంచాయితీ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం.01/2026 టెండర్ ప్రకటన తేది: 02.05.2026

ఇందుమూలముగా విడవలూరు మండలం రామతీర్థం గ్రామపంచాయతీలో తేదీ 01-04-2026 నుండి తేదీ 31-03-2027 వరకు ఒక సంవత్సర కాలం పరిమితితో ఈ క్రింది పోస్టులకు టెండర్లు దాఖలు పరచుకొనవచ్చును.

| వ. | వివరములు | పోస్టులు | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | తాత్కాలిక స్వీపర్స్, PWS ఆపరేటర్స్ పోస్టులు (తేది 01-04-2026 నుండి తేది 31-03-2027 వరకు) | 5 | రూ.100/- |
| 2 | తాత్కాలిక ఎలక్ట్రీషియన్ ఆపరేటర్ (తేది 01-04-2026 నుండి తేది 31-03-2027 వరకు) | 1 | రూ.100/- |

పై టెండర్లను తేది 06-04-2026 బుధవారం ఉదయం 10.30 గంటలకు టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 4.00 గంటలకు సీల్డ్ టెండర్లు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేస్తున్న సమయంలో తెలుసుకొనవచ్చును. ఏదైనా ప్రభుత్వ శెలవు ప్రకటించిన ఎడల తదుపరి పని దినమునందు టెండర్లు స్వీకరించబడును.

సం/- ఇన్‌ఛార్జ్ ఓ.సుమంత్, రామతీర్థం గ్రామ పంచాయతీ

## వేపినాపి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన డియంహెచ్ఓ



**వేపినాపి(రాపూరు),మే2ప్రభాతవార్త :** మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ వి.సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె పిహెచ్‌సిలోని రికార్డులను, సిబ్బంది హాజరు పట్టీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా వున్నాయని ఎండలు ఎక్కువగా వున్నప్పుడు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ తగిలనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారికి సూచించారు. ప్రజలకు అవరసమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచి గ్రామాలలో ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. ఈమె వెంట సిహెచ్‌ఓ వెంకటసుబ్బమ్మ, హెల్త్ సూపర్ వైజర్ పోలు కిశోర్ కుమార్, ఆరోగ్య సిబ్బంది వున్నారు.

## దామిశెట్టి శ్రీనివాసనాయుడు మృతి తీరనిలోటు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి



**కావలి, మే 2 ప్రభాతవార్త :** డిపిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్తపకులు ప్రముఖ పారిశ్రామికవేత్త దామిశెట్టి శ్రీనివాసనాయుడు ఇటీవల ఆకాల మృతి చెందారు. ఈ సందర్భంగా దామిశెట్టి స్వగ్రామైన కావలి రూరల్ మండలం, సర్వాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి చిత్రపటానికి శనివారం మాజీ ఎమ్మెల్యే వైసిపి సీఈసి సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసనాయుడు అకాలమరణం ఈ ప్రాంతానికి వ్యక్తిగతంగా తనకు తీరలిలోటని తెలిపారు. మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి వద్ద అత్యంత నమ్మకమైన శిష్యుడిగా ఉంటూ నియోజకవర్గ అభివృద్దిలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. నేను పోటీ చేసిన సమయంలో మండల రాజీయ బాధ్యతలను అయనే స్వయంగా నడిపించేవారన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా సొంత గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అనారోగ్యంతో ఉన్న శ్రీనవాసనాయుడు సతీమణి శాంతమ్మ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోసల గోపాల్‌రెడ్డి, అనంతరాజు, బాలక్రిష్ణంరాజు, మోహన్‌రావు, కాటా శ్రీనవాసులురడెడ్డి, పూనూరు మురళిరెడ్డి, గోపి, వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రెక్కింగ్ క్యాంపుకు ఎంపికైన క్యాండెంట్ ఆస్మాఆల్



**కావలి, మే 2 ప్రభాతవార్త :** వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏప్రిల్ 25నుండి మే 4వరకు టెన్ ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదం గవే ఆధ్వర్యంలో జరుగుతున్న 19వ వార్షిక శిక్షణా శిబిరంలో కావలి, వెంగళరావు నగర్‌లోని పొట్టి శ్రీరములు పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్తిని క్యాడెట్ ఎస్‌కె. ఆస్మాఆల్ ఇండియా ట్రెక్కింగ్ కాయంపుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల హెచ్‌ఎం వి.వెంకటేశ్వర్లు విద్యార్థినికి అభినందనలు తెలిపారు. టెన్ ఆంధ్ర నావెల్ యూనిట్ ఏఎస్‌ఓ సెకండ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేది నుంచి 15వతేది వరకు తమిళనాడులోని నీలగిరీస్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాలనుంచి ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపుకి క్యాడెట్స్ రావడం జరుగుతుందని తెలిపారు. అందులోనూ పాఠశాల విద్యార్తిని ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ క్యాంపులో ఆ క్యాడెట్ అన్ని విభాగాల్లో రాణించి విజయం సాధించి రాబోవు క్యాడెట్స్‌కి ఆదర్శంగా నిలవాలని కోరారు.

## వినాయక గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం



**కావలి, మే 2 ప్రభాతవార్త :** కావలి కచ్చేరి మిట్ట నివాసులు కీర్తిశేషులు శిఖరం శ్రీనివాస వరప్రసాదరావు 5వ వర్థంతి సందర్భంగా వారి సతీమణి శిఖరం సుజాత, కుమారుడు సంయుక్త సేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్రచే శనివారం స్థానిక ముసునూరు వినాయక గిరిజన కాలనీలో నివాసం ఉన్న పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్తాప అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ స్వర్గీయ శిఖరం శ్రీనివాస వరప్రసాద్‌రావు జ్ఞాపకార్థంగా సంస్థచే పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. గత నాలుగేళ్ళ నుంచి ప్రతి ఏడాది పేదలకు అన్నదానం చేస్తూ వారి దాతృత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఐటిడిపి అధ్యక్షులు కొర్రపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు క్రిష్ణయ్య,రామసుబ్బమ్మల జ్ఞాపకార్థం ఉచిత వైద్యం



**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు చెందిన దివంగత ఆర్‌యంపీ వైద్యులు డాక్టర్ కందుకూరు క్రిష్ణయ్య,రామసుబ్బమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు ఆర్‌యంపీ వైద్యులు డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు, డాక్టర్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో పెంచలకోన బ్రహ్మోత్సవాలలో మూడు రోజుల పాటు ఉచిత వైద్య సేవా శిభిరం నిర్వహించారు. ఇందులో బాగంగా రోగులకు ఉచితంగా ప్రాథమిక వైద్య చికిత్సతో పాటు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనేక సంవత్సరాలుగా తల్లితండ్రుల జ్ఞాపకార్థం వారు బ్రహ్మోత్సవాలలో భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ వైద్యశిభిరంలో జిల్లాలోని పలువురు ఆర్‌యంపీ వైద్యులు పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందించారు.

## కూల్‌డ్రింక్స్ వద్దు సహాజ పానీయాలే ముద్దు



**కావలి, మే 2 ప్రభాతవార్త :** కూల్‌డ్రింక్స్ తాగరాదని సహజ పానీయాలు తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ కోరారు. స్థానిక బిపిఎస్ సెటర్ వద్ద పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం కూల్‌డ్రింక్స్ వద్దు సహజ పానీయాలు ముద్దు అనే అంశంపై కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.మనోహర్‌బాబు, చెవి ముక్కు వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ విజయభాస్కర్‌రావులు మాట్లాడారు. కూల్‌డ్రింక్స్‌లో ఉండే అధిక చక్కెరస్తాయిలు రసాయనాలు గ్యాస్ వల్ల జీర్ణక్రియ దెబ్బతింటుందన్నారు. దీంతో ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులువచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు కొబ్బరినీరు, రాగిఅంబలి చెరుకురసం, నిమ్మరసం వంటి పానీయాలు తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళ్యాణి, శివప్రసాద్, డాక్టర్ సి.శివప్రసాద్, సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య,పట్టణ జెవివి ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, శ్రీకర్ల వెంకయ్య కె.హరినారపరెడ్డి, కార్యదర్శులు, అమిరిశెట్టి హజరతయ్య, పివిఎస్.సుధాకర్‌రావు, మండవ వెంకట రమణయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.జమీర్, ఎం.మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరి జయశ్రీచే అన్నమయ్య స్వరార్చన



**కావలి, మే 2 ప్రభాతవార్త :** శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యులు 618వ జయంతి సందర్భంగా స్థానిక వాయునందన ప్రెస్‌వీధిలోని సంకుల వారితోటలో ఉన్న శ్రీరామ్ మందిరం, సాయిమందిరంలో టంగుటూరి జయశ్రీచే అన్నమయ్య స్వరార్చన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ మహాసంఘం వైస్ ప్రెసిడెంట్ టీవీఎం ఎస్.ప్రకాష్ గృహం నుంచి మంగళ వాయిద్యాలతో శ్రీరామ నామ సంకీర్తనలతో ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ళపాలెం వెంకటక్రిష్ణ, ప్రముఖ సంగీత విద్యాంసులు కె.శ్రీధర్‌లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 40మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ ఉత్సవాల్లో బ్రాహ్మణ మహాసంఘం ప్రెసిడెంట్ పివిఎస్ ప్రసాద్, వాయునందన ప్రెస్ సెక్రటరీ కసవరాజు శ్రీనివాస్‌రావు, కచేరి మిట్ట సెక్రటరీ గణపతి మారుతి రామారావు, గుండు కోటేశ్వరయ్య మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.చంద్రశేఖర్ వాయునందన ప్రెస్‌వీధి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ప్రముఖ సంగీత విద్యాంసులు అంజినేయ శర్మ, కమిటీ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకులు



**చిల్లకూరు, మే 2, ప్రభాతవార్త :** వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చిల్లకూరు గ్రామంలో వైసిపి ఎస్సి సెల్ విభాగం ఆధ్వర్యంలో చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి ప్రజలకు చేసే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మేధావుల ఫోరమ్ కన్వీనర్ నందవరం సుబ్బారావు, ఎస్‌సి సెల్ వైస్ ఛైర్మన్ కొట్టు గురునాథం, రవి, ప్రవీణ్, రాకేష్, మాతయ్య, ఎస్‌సి సెల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రఘునాథం, ప్రవీణ్, వెంకటరమణ, సుందరం, అరుణ్ బాబు, సునీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి

- చిన్నారుల ప్రాణాలు మింగేసిన అనధికార గుంటలు
- సైదాపురంలో అలుముకున్న విషాధ ఛాయలు





**సైదాపురం, మే 2, ప్రభాతవార్త** సరదాగా చెరువులోకి ఈతకు వెళ్లి అనధికారికంగా తవ్విఉన్న గుంతలో ప్రమాదవశాత్తు మునిగిపోయి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన సైదాపురంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు సైదాపురంకు చెందిన చల్లా ఉష కుమారుడు 8వ తరగతి చదువుతున్న చల్లా చందు(14), అదే విధంగా వాకాటి మరియదాసు కుమారుడు 7వ తరగతి చదువుతున్న వాకాటి లక్కీ(12) ఇద్దరు కలిసి సైదాపురంలో ఉన్న పెద్ద చెరువు దగ్గరకు సుమారు 1గంటల ప్రాంతంలో సరదాగా ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో చిన్నారులు చెరువులోకి దిగుతుండగా ఆ ప్రాంతంలో అనధికారికంగా మట్టి తీసిన గుంతలు లోతుగా ఉండడంతో ఈ చిన్నారులు గమనించకపోవడంతో నీటిలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న స్థానికులు, గ్రామస్తులు ప్రమాద స్థలానికి చేరుకుని వారిని చెరువులో నుంచి బయటకు తీయగా అప్పటికే వారు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆ ప్రాంతమంతా విషాధ ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి ఎస్సై లక్ష్మీభవాని, తహసీల్దార్ సుభద్ర సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాల్లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గతంలో అనధికారికంగా చెరువులో మట్టి కోసం తవ్విన గుంతల వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీ భవాని మాట్లాడుతూ మృతి చెందిన చిన్నారులను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి పంపించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం కావాలి : ఎమ్మెల్యే



**వింజమూరు, మే 2, ప్రభాతవార్త** వింజమూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం.ఉమామహేశ్వరరావు శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీసుశాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంభించాలని, బాధితుల సమస్యలపై త్వరితగతిన స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని, వింజమూరు మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన గణనకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



**గూడూరు, మే 2, ప్రభాతవార్త** దేశ వ్యా ప్తంగా జరుగుతున్న జనగణన 2027లో భాగంగా ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సరైన సమాధానం ఇచ్చి సహకరించాలని గూడూరుమున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు శనివారం గూడూరు మున్సిపల్ కార్యాల యంలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన 2027 ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ ఘటన కార్యక్రమం ముగిసిందని మే ఒకటి నుండి ఇంటింటికి వచ్చి ప్రభుత్వం నియమించిన ఎన్యూ మరేటర్లు 33 అంశాలతో కూడిన సమాచారాన్ని సేకరిస్తారని ఆ సమాచారం కూడా గోప్యంగా ఉంచుతారని ఆయన తెలిపారు. అందుకు ప్రజలు సహకరించి సమాచారం అందించాలని కమిషనర్ తెలిపారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే



**గూడూరు, మే 2, ప్రభాతవార్త** పేదలకు వరం సి.ఎం రిలీఫ్ ఫండ్ అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా మంజూరైన 32 చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 15 లక్షల 69 వేల 932 రూపాయలు సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్కరికి కూడా సీఎం సహాయనిది రాలేదని గుర్తు చేశారు. మండల నాయకులు తమ ప్రాంతంలో ఎవరైనా పేద ప్రజలు ఆరోగ్య నిమిత్తం ఇబ్బంది పడుతుంటే వారిని గుర్తించి తెలియజేయాలని పార్టీలకతీతంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, అబ్దుల్ రహీం, మట్టం శ్రావణి రెడ్డి, గుండాల లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని సేవలో జనసేన నేత నూనెమల్లిఖార్జున యాదవ్



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త –విద్య** నెల్లూరు రూరల్ పరిధిలో వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వా మి సేవలో జనసేన పార్టీ కోర్‌కమిటీ సభ్యులు నూనెమ ల్లిఖార్జునయదవ్ పాల్గొన్నారు. ఆలయంలో మూల వరులకు నిర్వహించిన పూలంగి సేవ ఉభయ కర్తలుగా వారు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు స్వామి వారికి సేవ చేసుకునే సదావకాశం తనకు లభించటం ఎన్నోజన్మల పుణ్యఫలమన్నారు. దీనిని తమకు లబించిన దైవ అనుగ్రహంగా భావిస్తున్నా మన్నారు. గత 40 సంవత్సరాలుగా ఈ పూలంగి సేవలకు తమ కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరిస్తున్నారని గుర్తుచేశారు. భక్తుల కోర్కెలు తీర్చే లక్ష్మీనరసింహస్వామి వారికి సేవ చేసుకోవటం తమకు కలిగిన భాగ్యంగా బావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నూనె రుషియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా
# కమ్మ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు దర్గామిట్టలోని నెల్లూరు క్లబ్ సమావేశ మందిరంలో నెల్లూరు జిల్లా కమ్మ జన సంక్షేమ సమితి నూతన ఎగ్జిక్యూటివ్ బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం: గౌరవ అధ్యక్షులుగా** రావి మోహన్ చౌదరి, ఎలమూరి రంగయ్య నాయుడు, **అధ్యక్షుడు** రుద్రపాటి వెంకటేశ్వర్లు నాయుడు, **ప్రధాన కార్యదర్శిగా** చౌదరి పెట్రోల్ బంకు అధినేత పేరం రవికుమార్ చౌదరి, **వైస్ ప్రెసిడెంట్లు** సూరపనేని మల్లిఖార్జున్ నాయుడు, మాలేపాటి చైతన్య, **సలహాదారులుగా** మద్దిపాటి ప్రసాదరావు, కన్నెధారి చంద్రశేఖర్, **ఆర్గనైజింగ్ సెక్రటరీ** వీరేపల్లి అశోక్, **కోశాధికారిగా** కొల్లూరుబాలకృష్ణ చౌదరి, **సెక్రటరీలుగా** గుడిపాటి నరసింహులు, నలుబోలు బలరామయ్య, వింజమూరు నరసింహనాయుడు, గుడ్లూరు రవిచంద్ర, పబ్లిసిటీ సెక్రటరీ పొత్తూరు రాధాకృష్ణ,

**క్రియాశీల కమిటీ సభ్యులు:** సీహెచ్ వెంకట నరసయ్య నాయుడు, కిలారి శ్రీనివాసుల నాయుడు, వి.సంజీవయ్య, జి.శ్రీహరి నాయుడు, వాసిరెడ్డి చిరంజీవి నాయుడు, సూరపనేని జనార్ధన్ నాయుడు, తాళ్ళూరి మారుతి నరహరి, ఎం.వెంకట కృష్ణయ్య, టి.శ్రీనివాసరావు, కమ్మపెద్ద పెంచలనాయుడు, పచ్చా మాల్యాద్రి, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, ఎల్.బాబు, కే.అశోక్ చక్రవర్తి, ఎనుగంటి నాగేంద్ర, జవ్వాజి రమేష్.

**లక్ష్యాలు:** ఈ ఎన్నికైన కొత్త బాడీ నెల్లూరు కమ్మ సంఘాన్ని బలోపేతం చేసి పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వైద్య సాయం, వివాహ పరిచయ వేదికలు వంటి సంఘ పురోభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ కార్యక్రమంలో జనరల్ బాడీ కీలక సభ్యులు మాజీ అధ్యక్షులు హోటల్ మోతి మహల్ అధినేత నవీన్ చౌదరి, రిటైర్డ్ వీఆర్ కాలేజీ లెక్చరర్ శివరాం నాయుడు, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, దండమూడి హేమంత్, మధుసూదన్ నాయుడు, సిటీ బేకరీ అధినేత వల్లూరి మహేష్, పావులూరి సుందర రామయ్య నాయుడు తదితర కమ్మకుల పెద్దలు పాల్గొన్నారు.

## బుచ్చి ఉపాధ్యాయులకు సోమిరెడ్డి అభినందనలు



**బుచ్చి మే 2 ప్రభాతవార్త** కవితలు,కథలు పిల్లలకు నేర్పుతు ఆలోచన రేకెత్తించి సృజనాత్మకతను వెలిసి తీస్తు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసున్న బుచ్చిరెడ్డి నగర పంచాయితీ రామచంద్రాపురం ప్రాథమికోన్నతపాఠశాల ఉపాధ్యాయులు,సాహితవేత్త గండి కోట సుధీర్‌కుమార్,కృత్రిమ మేధతోఅంగన్వాడి ప్రాధమిక పాఠశాలల ,పిల్లలు,ఉపాధ్యాయులకు బోధనను సులభతరం చేయడానికి అనునిత్యం శ్రమిస్తున్న రేబాల ప్రాధిమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.వి.కే ప్రసాద్‌రాలును అభినందించారు. వెంకటాచలం మండలం గొలగమూడి శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి సన్నిధిలో జరిగిన శనివారం విశ్వంభరుడు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవిష్కరించి ప్రశంసిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఈ పుస్తకాన్ని వినియోగించుకొని నేటి సాంకేతిక యుగంలో రాణించాలన్నారు. ఆట,పాటల రూపంలో బోధించడం వలన విద్యార్థులు పాఠశాలలకు రోజు రావడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సెజ్లో మహానాడు స్థల పరిశీలన
## మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారాయణ సమీక్ష



**కొడవలూరు, మే 2 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని కిసాన్ సెజ్ ప్రాంతంలో మహానాడు నిర్వహణకు ప్రతిపాదించిన స్థలాన్ని రాష్ట్ర పురపాలక శాఖ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులు మంత్రి నారాయణకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానాడు నిర్వహణకు అనువుగా ఉన్న ప్రదేశాలు, ప్రధాన వేదిక ఏర్పాటుకు తగిన స్థలం, వాహనాల నిలుపుదల కోసం కేటాయించగల ప్రాంతాలు, రాకపోకలకు అనుకూలంగా ఉన్న మార్గాలు, ప్రజలకు అవసరమైన తాగునీరు, విద్యుత్, పారిశుధ్య వసతులపై కిసాన్ సెజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మహానాడుకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లకు అనుకూల పరిస్థితులు, అత్యవసర సేవలకు అందుబాటులో ఉండే మార్గాలపై అధికారులతో చర్చించారు. స్థల విస్తీర్ణం, సభా ప్రాంగణ నిర్మాణానికి అనువైన ప్రాంతాలు, వేదిక నిర్మాణానికి అవసరమైన సదుపాయాలపై కూడా మంత్రి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,కావలి రెవెన్యూ విభాగ అధికారి ఎలీషా, మండల ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరిరెడ్డి, వీరేంద్ర చౌదరి, కొడవలూరు వలయ పరిశీలకుడు దుర్గాప్రసాదరావు, కిసాన్ సెజ్ ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పరిణయం.. పరమానందం..
## నయనానందకరంగా సీతారాముల కల్యాణం




**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, పర్యవేక్షణలో అత్యంత వైభవంగా కొనసాగింది. కోదండరాముడు , సీతమ్మ తల్లి పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెలుగా ఆశీనులైన వేళ ఆ కల్యాణ వేడుకను కనులారా వీక్షించిన భక్తజనం పులకించిపోయారు. ఈ కళ్యాణ వేడుకలో ఒక్కో ఘట్టాన్ని రుత్వికులు ఆసాంతం వివరిస్తూ సీతారాముల శిరస్సుపై జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సుమూహూర్తం వేళ అలంకరించిన ఈ దృశ్యాన్ని చూసి భక్తులు పరవశులయ్యారు. మాంగల్యం తంతునా నేనా.. లోకరక్షణ హేతునా అనే మంత్రం వినిపించగానే సీతమ్మ వారిని కోదండరాముడు మంగళసూత్ర ధారణతో పరిణయమాడిన వేళ భక్తులు రెండు చేతులతో నమస్కరించారు. ఆ ప్రాంగణమంతా సీతారాముల నామస్మరణతో మారుమోగిపోయింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న భకులు పెద్ద సంఖ్యలో కానుకలు చదివించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డితో పాటు మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేవ్వర్లు దంపతులు, రుత్వికులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లాకు చెందిన వారికి పార్టీ పదవులు

### ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షులు మాబు



**నెల్లూరు కార్పోరేషన్ మే 2 ప్రభాతవార్త** :నెల్లూరు నగరంలోని స్థానిక గాంధీబొమ్మ ఆర్‌పిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కెస్ఎ.మాబు మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించామని పార్టీ అభివృద్ధి కోసం పలు తీర్మాణాలు చేశామని చెప్పారు. అందులో భాగంగా జిల్లాకు చెందిన వాటంబేటి నాగేంద్రను జిల్లా కారనయదర్శిగా ఆర్‌వైఎఫ్ఐ యూత్ వింగ్ ఆర్ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ వింగ్ జిల్లా ఇన్‌చార్జ్‌గా, నెల్లూరు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా గరికిపాటి స్వప్న, యూత్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూపిలి వంశీక్రిష్ణ, కల్చలర్ వింగ్ జిల్లా ఇన్‌చార్జ్‌గా కరసాల జయకుమార్, యూత్‌వింగ్ నగర అధ్యక్షులుగా వల్లం నాగ సందీప్ ప్రధాన కార్యదర్శిగా యట్టి రవికుమార్‌లను నియమిస్తున్నట్లు తెలిపారు.త్వరలో ఉమ్మడి నెల్లూరుజిల్లా అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లను కూడా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు, ఉపాధ్యక్షులు బత్తుల మధూసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ విద్యార్థి ఆక్సజ్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, మే 2 ప్రభాతవార్త** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక ఐఏఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి కె.అక్సజ్‌రెడ్డి 595 మార్కులు సాధంచి ప్రతిభ కనపరిచిన సందర్భంగా శని వారం స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తన నివాసంలో విద్యార్థినిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి అక్సజ్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. వారి కృషి వల్లే ఇలాంటి మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులకు నాగబాబు అభినందనలు



**కలువాయి మే 2 ప్రభాతవార్త** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్‌ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్దఎత్తునశ్రీకారం చుట్టారు. ఇందులో భా గంగా పార్టీ నాయకత్వం పిలుపు మేరకుకలువాయి మండల జనసేన నా యకులు సభ్యత్వాలు నిర్వహించగా వీరిలోజనసేన పార్టీ వీరమహిళ తోకల ప్రవల్లిక,నరేష్‌లు 5 వందలకు పైగా సభ్యత్వాలు నిర్వహించగారాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, ఆద్వర్యంలో ఎంఎల్‌సి నాగబాబును హైదరాబాద్‌లోకలిశారు. పార్టీకి సేవలను అందించే క్రమంలో మండలంలో పెద్దఎత్తున ఉద్యమి సభ్యత్వ నమోదుకు వారి చేసిన సేవలను ఈ సం దర్భంగా నాగబాబు అభినందించారు.

## ఉదయగిరి ఎంపీడీవోగా సుకుమార్ బాధ్యతలు స్వీకరణ



**ఉదయగిరి, మే 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీవోగా శనివారం టి.సుకుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈయన సూళ్లూరుపేట ఎంపీడీవోగా ఉంటూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇన్‌చార్జి ఎంపీడీవోగా పని చేసిన ఎస్.మోహన్‌రావు యధావిధిగా డిప్యూటీఎంపీడీవోగా కొనసాగుతున్నారు. వేసవి దృష్ట్యా మండలంలో ఎటువంటి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని ఎంపీడీవో సుకుమార్ తెలిపారు. అలాగే మండలంలో అందరితో చక్కగా కలిసిమెలిసి పని చేస్తానని ఆయన అన్నారు.

## బీదా రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంజాం రాఘవేంద్రం

- బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి - ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సూచన



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరులో గౌరవ శాసనమండలి సభ్యులు, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు బీదా రవిచంద్రని, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన గంజాం రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతోసత్కరించి, తనకు కల్పించిన అవకాశానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గంజాం రాఘవేంద్రం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీఉ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన గంజాం రాఘవేంద్రం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులవడం ఆనందదాయకమని పేర్కొన్నా రు. తనకి అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో భక్తిశ్రద్ధలతో నిర్వర్తించి మరిన్ని ఉన్నత స్థానాలను అధి రోహించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రజక సంఘం అధ్యక్షుడు గంధం అంకయ్య, కావలి గవర్నమెంట్ హాస్పిటల్ డైరక్టర్ ఏటూరి శివకుమార్, నెల్లూరు రూరల్ నాయకుడు ములుమూడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు నుంచి రాష్ట్ర స్థాయి కీర్తి.. నేతాజీవిద్యార్థుల ఘనత




**వింజమూరు, మే 2, ప్రభాతవార్త** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనపరిచిన శ్రీ నేతాజీ వికాస్ పాఠశాల విద్యార్థులు వింజమూరు పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక నేతాజీ వికాస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రతిభా విద్యార్థుల అభినందన సభకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను సత్కరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి 600మార్కులకు 598మార్కులు సాధించి రాష్ట్ర సాయిలో వింజమూరు ఖ్యాతిని ఇనుమడింపచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులు నేతాజీ పాఠశాలకు ఆణిముత్యాలు. వీరి ప్రతిభ నియోజకవర్గానికే ఆదర్శం అని కొనియాడారు. 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతిని ఎమ్మెల్యే స్వయంగా ప్రకటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారుఅని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ విద్యార్థులకు ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా ప్రోత్సాహాన్నిఅందించి, మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పాఠశాల కరస్పాండెంట్ కేవీ రత్నంకు ఎమ్మెల్యే సూచించారు. శ్రీ నేతాజీ వికాస్ పాఠశాల భవిష్యత్తులో జిల్లా స్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు ఎల్సీ రమణారెడ్డి, ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్‌బీకేఆర్‌కు రుణపడి ఉంటాం పూర్వ విద్యార్థులు స్పష్టం



**కోట,మే 2 ప్రభాతవార్త** ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు తామంతా జీవితాంతం రుణపడి ఉంటామని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 2004..2009 ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు. మెకానికల్, ఎలక్ట్రల్ ఇంజినీరింగ్ విద్యార్థులు శనివారం కళాశాలకు చేరుకొని కలియగ తిరిగారు. తాము ఆరోజుల్లో ఏంత కష్ట పడి క్రమశిక్షణతో చదువుకున్నందున నేడుఉన్నత రంగాల్లో స్థిర పడ్డామని చెప్పారు. ఆరోజు ఎలక్ట్రల్ అధ్యాపకులు శంకరయ్య తమను భయపెట్టి చదివించారని పేర్కొన్నారు.ఎప్పటికీ శంకరయ్య మస్టార్ ను మరిచిపోలేమన్నారు. ఎన్‌బీకేఆర్‌కు కళాశాలకు దేశంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఎన్‌బీకేఆర్ విద్యార్థులంటే సమాజంలో మంచి గౌరవ మర్యాదులు ఉంటాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ అనేది ఉంటే జీవితంలో ఏ రంగంలోనైనా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. తమ కర స్పాండేట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కళాశాలను ప్రగతి పథంలో ముందుకు తీసుకేళ్లాతున్నారని పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ప్రిన్సిపల్ శ్రీనివాసులను ను ఘనంగా సన్మానించారు. చదువుచెప్పిన శంకయ్య, అక్బర్ అధ్యాపకులను శాలువతో సన్మానించారు. అంతక ముందు పూర్వ విద్యార్థులు కళా శాలంతా కలియుగ తిరిగారు. చదువుకున్న తరగతి గదులను చూసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు.ఈ సమావేశంలో వివిధ బ్రాంచిల విభాగాదిపతులు, డాక్టర్.ఎస్.సురేష్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను రాయితీపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, మే2 ప్రభాతవార్త** : కోవూరు మండలం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను చెలింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రాయితీ ప్రకటించిందని, దీనిని గృహ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూ రులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మే నెలలో ఇంటి పన్నులు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని, దీనిపై ప్రజల్లో దండోరా రూపంలో అవగాహన పెంచి ఇంటి పన్నులు సకాలంలో పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గతంలో బాకీలు ఉన్న వారు ఈ నెలలో చెల్లించి 5 శాతం రాయితీ కూడా పొందే అవకాశం ఉందని, ఇటువంటి మంచి అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించు కోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు పన్ను చెల్లించే వారు స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా నేరుగా చెల్లించే అవకాశంఉందన్నారు. దీనినిదృష్టిలో పెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు ప్రజల్లో దానిపై అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, ఉన్నారు.

## అట్టహాసంగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- తరలివచ్చిన తీరప్రాంత ప్రజలు



**కోట, మే 2 ప్రభాతవార్త** వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు కోట మండలం విద్యానగర్‌లోని బాలభారతి స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరి గాయి. ఈ సందర్భంగా పేర్నాటి ఛారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు వివిధ గ్రామాల వైసీపీకార్యకర్తలు,శ్యాంప్రసా ద్‌రెడ్డి అభిమానులు తరలివచ్చారు. అభిమాన నాయకుడు, పేద ప్రజలకు అండగా నిలిచే శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలకు కోట ,వాకాడు,చిట్టమూరు,చిల్లకూరు, గూడూరు, సైదాపురం,



రాపూరు మండలాల నుంచి వందలాది మంది కార్యకర్తలు తరలివ చ్చారు. జన సందోహం మధ్య శ్యాంప్ర సాద్‌రెడ్డి 54 కిలోల కేక్ కట్‌చేశారు. బాణసంచా వేడుకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. అభిమానుల మధ్య శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ముందుగా ఆయన వేదపండితులు ఆశీస్సులు అం దుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు రెడ్‌క్రాస్ వైద్యులు, గూడూరు ఏరియా ఆసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్ వైద్యులు వందలాది మంది నుంచి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ వైసీపీ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, పాముల సురేంద్ర, ఉప్పల ప్రభాకర్, విన్నమాల ప్రభాకర్, వేణురెడ్డి, గురుస్వామి, ప్రసాద్, విగ్రహాల రఘురామయ్య పాల్గొన్నారు.

